Visalaandhra dt- 01/02/14

# మెట్రో రైలుకు మంచి స్పందన

## మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలని డిమాండ్లు

## హెచ్ఎంఆర్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్ (వివి) : హైదరాబాద్ మెట్రో రైల్‌కు మంచి స్పందన లభిస్తుందని, మరికొన్ని ప్రాంతాలకు పొడిగించాలనే డిమాండ్లు పెరుగు తున్నాయని హెచ్ఎంఆర్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. కారిడార్-1 పరిధి లోని మియాపూర్ లైన్‌ను పటాన్‌చెరు, సంగారెడ్డి వరకు పొడిగించాలని బిజెపి మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ కె.లక్ష్మణ్, బద్దంబాల్ రెడ్డితో కూడిన బృందం కోరినట్లు అయన వెల్లడించారు. ఈ మేరకు ఒక వినతిపత్రాన్ని అందజేసినట్టు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పటాన్‌చెరు, సంగారెడ్డి ప్రాంతాల్లో ఎక్కువగా పరిశ్రమలు ఉన్నాయని, అందుకే (మిగతా 6వ పేజీలో)

# మెట్రో రైలుకు మంచి స్పందన

(మొదటి పేజీ తరువాయి)

రాకపోకలు ఎక్కువగా ఉంటాయని బిజెపి బృందం అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే మెట్రో రైల్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, అందుకే వివిధ ప్రాంతాల నుంచి విశేష స్పందన లభిస్తుందని రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు, సంగారెడ్డి పొడిగింపు విషయమై కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపిస్తామని ఆయన తెలిపారు.